క్లుప్తంగా

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

మాచర్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మంగళవారం ప్రారంభించారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జడ్జి మాట్లాడుతూ ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ఆర్టీసీ డీఎం బత్తుల వీరాస్వామి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ


ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి

మాచర్ల: నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్‌బీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మీకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 12 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 7842747682 సంప్రదించాలని కోరారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



పిడుగురాళ్ల: రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖలీల్ దాబా నుంచి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు సుమారు 5.5 కిలో మీటర్ల పొడవునా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ రాంప్రసాద్, ఏజీ జి.మురళి, డిస్ట్రిక్ అవార్డు చైర్ డాక్టర్ పి.విష్ణుబాబు, చెట్టినాడు సిమెంట్స్ జాయింట్ ప్రెసిడెంట్ సీతరాములు, హెచ్‌ఆర్ రాజు, జీఎం లక్ష్మణరావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోట రమేష్, సెక్రటరీ పాపయ్య గుప్తా, కమిటీ సభ్యులు గంధం హరికృష్ణ, కొత్త రవి, స్వామి, రాజేష్ పాల్గొన్నారు.

మాలలు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలి



విజయపురిసౌత్: మాలలు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని విశ్రాంత ఐఆర్ఎస్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి దేవీప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం విజయపురిసౌత్‌లో మాల మహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మాతసరోవర్‌లో అంబేడ్కర్ వారసుల ఆత్మీయ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని అన్నారు. పేదలు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్, కాంట్రాక్టర్ లక్షయ్య, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ హైకోర్టు అడ్వకేట్ గుర్రం రామారావు, చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్ ముత్తయ్య, పురాణం శ్రీను, పిల్లి రాజుబాబు, స్టాలిన్, నర్సింహమూర్తి, కట్టా రాజు, వెంకటనారాయణ, సిహెచ్.శ్రీనివాసరావు, నారాయణ, అండ్రూస్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



రెంటచింతల: మండలంలోని పశర్లపాడు గ్రామంలోని పలు ప్రాంతాలలోని వైఎస్సార్ విగ్రహాలకు ఆయన సర్పంచ్ షేక్ హస్సాన్, పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. మిట్టగుడిపాడు గ్రామలంలో పార్టీ నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లుఅర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఆరికట్ల వెంకటేశ్వరరెడ్డి, బిక్కన్ వలి, చింతరెడ్డి వెంకటరెడ్డి, గాదె వెంకటరెడ్డి, చిందిరాల పాపిరెడ్డి, గాదె లచ్చిరెడ్డి, ఆరికట్ల చిన్న వెంకటరెడ్డి, ఎ. నాగరాజు, ఎన్ హరినాయక్, సీహెచ్ రామయ్య, షేక్ బాషా, వెన్నా చిన్న లింగారెడ్డి పాల్గొన్నారు.


వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గురజాలలో పులిహోర పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్రకార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి తదితరులు


మాచవరంలో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి


మాచర్ల బస్టాండ్ సెంటర్‌లో అల్పాహారం పంపిణీ చేస్తున్న పిన్నెల్లి రమా

పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్

- వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు
- పేదలకు అన్నదానం

మాచర్ల: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెచప్పుడు అని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమా పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. వాడవాడలా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలోని దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం తపించిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. ఆయన బాటలోనే నడుస్తూ ఆయన ఆశయాలను మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్లు ఉప్పలపాటి పెద్దబ్బాయ్, యరబోతుల శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు పెద మల్లుస్వామి, షఫీ, నవులూరి భాస్కరరెడ్డి, పార్టీ రెంటచింతల, మాచర్ల రూరల్, దుర్గి మండల అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, కొండా శివలింగ రాజు యాదవ్, ఉన్నం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మేకల కోటిరెడ్డి, చల్లా మట్టారెడ్డి, చుండూరు చంద్రశేఖర్‌రెడ్డి, కొంగర సుబ్రహ్మణ్యం, రాష్ట్ర యువజన విభాగ నాయకులు నవులూరి చెన్నారెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ కోటిరెడ్డి, సర్పంచి ఓరుగంటి చిన్న, కౌన్సిలర్లు వేల్పుల గురవయ్య, మందా సంతోష్, చవ్వా బాలస్వామిరెడ్డి, ఎస్టీ విభాగం జిల్లా నాయకుడు నూన్సావత్ రంగానాయక్, మున్నా మురళి, జిల్లా అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, అల్లయ్య, మాజీ ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎస్సీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల సుందరరావు, పార్టీ నాయకులు పిన్నెల్లి హనిమిరెడ్డి, కందుకూరి మధు, యేరువ ప్రతాపరెడ్డి, తాళ్లపల్లి ఈశ్వరయ్య, వెంకట్రామయ్య, మోరా రామకృష్ణారెడ్డి, బొంగురు, అగ్గిరాముడు, కంభంపాటి అమర్, మద్దికర శ్రీనివాసరెడ్డి, జిల్లా విభాగం మహిళా నాయకురాలు అనంతరావమ్మ, ధనలక్ష్మి, చల్లా మోహన్ పాల్గొన్నారు. అల్పాహారాన్ని పంపిణీ చెప్పారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి..

మాచర్ల: పట్టణంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం మంగళవారం మాచర్లలో పలు చోట్ల నిర్వహించారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని, 13వ వార్డు ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, కౌన్సిలర్ చవ్వా బాలస్వామిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన నాయకులు మల్లారెడ్డి, బీసీ విభాగ నాయకులు వెంకటేశ్వర్లు, బద్రిలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రింగురోడ్డు సెంటర్‌లో

పట్టణంలోని రింగురోడ్డు సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎంపీపీ పోతురెడ్డి కోటిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, జెడ్పీటీసీ సభ్యుడు పెద్ద మల్లుస్వామి, జిల్లా మహిళా విభాగం నాయకురాలు అనంతరావమ్మ, బీసీ జిల్లా యువజన విభాగం నాయకులు పిల్లి కొండలు, దేవళ్ల సాంబశివరావు, కొత్తపల్లి పున్నారెడ్డి, కౌన్సిలర్ మందా సంతోష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చల్లా కాశయ్య, చల్లా మోహన్, బాలమ్మ, ఆకుల శ్రీనివాస నాయుడు, దేవళ్ళ యోగయ్య, గుంజ నాగ అంజి, తిరుమలకొండ దుర్గారావు, బత్తుల శ్రీనివాసరావు, వల్లెపు దుర్గారావు, బొంగురు, అగ్గిరాముడు, వడ్డెర సంఘ నాయకులు ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు.

మాచర్ల మండలంలో...

మాచర్ల రూరల్: మండలంలోని కొత్తపల్లిలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పోతురెడ్డి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాల్లో సర్పంచి ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఆరికట్ల పున్నారెడ్డి, హనిమిరెడ్డి, దశబంధపు కొండలు, ప్రతాపరెడ్డి, బాలిరెడ్డిలు ఉన్నారు.


పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ రోడ్డులో మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి


ఉప్పలపాడులో నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజల కన్నీటి కష్టాలు తెలిసిన నేత రాజన్న

మాచవరం: ప్రజల కన్నీటి కష్టాలు తెలిసిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్లవోలు, పిల్లుట్ల, మాచవరం గ్రామాల్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శివయాదవ్, పార్టీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్, నాయకులు దారం లచ్చిరెడ్డి, చింతా పుల్లారెడ్డి, గురజాల నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు గుర్రం గురవారెడ్డి, జిల్లా కార్యదర్శి జిలుగు నరసింహారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మహ్మద్ జాని, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య, మండల నాయకులు కావటి కిషోర్, గుమ్మా హుస్సేనయ్య, వెలిశల అనిల్‌కుమార్, నరసింహారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాలు సాధిద్దాం

దాచేపల్లి: మహానేత వైఎస్సార్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. నారాయణపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, నడికుడి రైల్వే గేట్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి, దాచేపల్లి, నడికుడి నారాయణపురం, ఇరికేపల్లి, గామాలపాడు, కేసానుపల్లి, తంగెడ, ముత్యాలంపాడు, శ్రీనగర్, రామాపురం, పెదగార్లపాడు, పొందుగుల, మాదినపాడు, కొత్తూరు, సారంపల్లి అగ్రహారం, తక్కెళ్ళపాడు, శ్రీనివాసపురం గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డెర విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు దేవళ్ల రేవతి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోటా కృష్ణ, షేక్ సుభాని, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, జెడ్పీటీసీ సభ్యుడు మూలకొండ ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ కందుల జాను, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్ బాషా, కొమరబత్తిన విజయకుమార్, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్ సత్తార్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ సర్పంచులు బి.విజయకుమార్ రెడ్డి, వినుకొండ కోటేశ్వరరావు, సర్పంచులు కూసం నాగిరెడ్డి, షేక్ ఇమామ్ వలీ, వెంకట చారి, కర్పూరపు వెంకట కోటయ్య, ఎంపీటీసీలు జంగిలి నరసింహారావు, ఆకూరి వెంకటరెడ్డి, నంద్యాల వీరారెడ్డి, నాయకులు కుందూరు తిరుపతి రెడ్డి, మేడతి నరసింహారావు, మీసాల ఆనందరావు, ముత్యం చెన్నారెడ్డి పాల్గొన్నారు.

వెల్దుర్తి మండలంలో...

వెల్దుర్తి: మండలంలోని ఉప్పలపాడులో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పులిహోర, స్వీట్లు పంపిణీ చేశారు.

గురజాల మండలంలో...

గురజాల రూరల్: నగర పంచాయతీ జంగమహేశ్వరపురంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వి.అమరారెడ్డి, గంగవరం గ్రామంలో షేక్ పీర్ అహ్మద్, బి.బ్రహ్మేశ్వరరావు, పల్లెగుంతలో వి.మల్లయ్య, నరేష్, మాడుగులలో పార్టీ బీసీ విభాగం అధ్యక్షుడు సిద్దాడపు గాంధి, నాలి గురవయ్య, పులిపాడులో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి, కె.రవిశంకర్, చర్లగుడిపాడులో ఎంపీపీ వేముల శేషమ్మ, చలమయ్య, కె.అంజిబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

మహిళల కన్నీటిలో కొట్టుకొని పోతారు..

పిడుగురాళ్ల రూరల్: మండలంలోని జానపాడులో నిర్వహించిన వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జానపాడు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని దృక్పథంతో బ్రిడ్జి తీసుకొచ్చామని తెలిపారు. బ్రిడ్జి పనులు పూర్తి చేసే వరకు పోరాటం చేద్దామని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింత సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ సాతులూరు బాబు, మాజీ అధ్యక్షులు చల్ల పిచ్చిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరభద్రుని రామిరెడ్డి, నియోజవర్గ యూత్ అధ్యక్షులు సాంబశివరావు, మండల ఉపాధ్యక్షులు గండికోట కోటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ పల్లా శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు సాంబయ్య మాజీ వైస్ ఎంపీపీ సురాబుత్తిని శ్రీనివాసరావు, ముస్లిం మైనారిటీ సెల్ నాయకులు మహమ్మద్ కాశిం, మణికంఠ, ఎంపీటీసీలు శీను , బాబు, ఎలమందరావు .ఆదం మాజీ సర్పంచ్ దానయ్య, మహిళా నాయకురాలు నీలిమ పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



విజయపురిసౌత్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. సాగర్ ముఖద్వారం వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామిరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, పంటల బీమా, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలకు రూపకల్పన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మత్స్య కారుల సంఘం మాజీ అధ్యక్షుడు కారే ముసలయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు బీర్నీడి రమేష్, పార్టీ మండల కార్యదర్శి గుర్రం సాగర్ బాబు, లాకా వెంకటరమణ, బీర్నీడి కుమార్, సీనియర్ నాయకులు రామదాసు, ఇస్మాయిల్, చోడిపల్లి భూలోక, మల్లి శ్రీను, అరవపల్లి సునీల్, ఆరవపల్లి సుమన్, ఫణి, లక్ష్మీ నారాయణ, ఆనంద్, కోదండ, సొరడ రమణ, మైలపల్లి ధనరాజు, యజ్జల కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటు వేయమన్న మహానేత..

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: 2004 నుంచి 2009 వరకు చేసిన అభివృద్ధిని చూసి రాష్ట్ర ప్రజలు ఓటు వేయాలని గర్వంగా చెప్పి రెండో సారి కూడా ముఖ్యమంత్రి అయిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. తొలుత పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ బిర్యానీ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని అంజిరెడ్డి హాస్పిటల్ వద్ద ఉన్న వైఎస్సార్ భారీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి, జానపాడు రోడ్డులోని రైల్వే ట్రాక్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి, 5వ వార్డులోని పులిచింతల పునరావాస కేంద్రమైన ఆర్‌ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రజలకు మంచి ప్రభుత్వాన్ని అందించేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుంకి కంకణం కట్టుకొని ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్లు మాదాల కిరణ్‌కుమార్, చింతా సుబ్బారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వీరభద్రునిరామిరెడ్డి, మండల మాజీ కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ జైలాబ్దిన్, సత్తార్ సీతరామిరెడ్డి, వెన్నా శ్రీనివాస రెడ్డి, బత్తుల నాగిరెడ్డి, పులిచర్ల రాంబాబు, ముక్కాల నిరంజన్, నరసింహారావు, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పిడుగురాళ్ల: వృద్ధుల మోములో చిరునవ్వులు కనిపించేలా చేసిన వ్యక్తి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని సాయి వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎండీ అలీం పాల్గొన్నారు.


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ అశోక్‌కుమార్


మాచర్ల మండలంలో అన్నదానం చేస్తున్న కాసు


కొత్తపల్లిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మహానేతకు ఘన నివాళి

కారెంపూడి: కారెంపూడి కోట బురుజు సెంటర్ వద్ద వైఎస్సార్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, మండల అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖర రెడ్డి, జెడ్పీటీసీ షఫీ, ఎంపీటీసీ ఆరీఫ్, పార్టీ సీనియర్ నాయకుడు అక్బర్, బొంకూరి నాగేశ్వరరావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాదెవారిపల్లె, కాచవరం, మిరియాల, లక్ష్మీపురం, చినగార్లపాడు, రెడ్డిపాలెం గ్రామాలలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

పేదల దేవుడు రాజశేఖరరెడ్డి

గురజాల: పేద ప్రజల ఆరాధ్య దేవుడు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీలోని బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద ఉన్న దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా యెనుములతో పాటు సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి మృతి చెందినప్పటికి ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, జెడ్పీటీసీ సభ్యుడు అరికట్ల శ్రీనివాసరెడ్డి, మండల మాజీ కన్వీనర్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సిద్దాడపు గాంధి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.అమరారెడ్డి, మన్నెం ప్రసాద్, కె.ఆదినారాయణదత్తు, గోళ్ల సైదయ్య, మహంకాళీ యశోద దుర్గా, కాశీబాబు, వెంకటనారాయణ, జక్కా సత్యం, షేక్ పీర్ అహ్మద్ ఉన్నారు.

జీబీసీ కాలనీలో..

స్థానిక జీబీసీ కాలనీలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి పార్టీ బూత్‌కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా చినకోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, గోళ్ల సైదయ్య, పోలా సతీష్ పాల్గొన్నారు.


మాచర్ల రింగురోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర, జిల్లా నాయకులు


మాచర్ల రైల్వే స్టేషన రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


నడికుడి రైల్వే గేట్ వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


నారాయణపురం రెడ్ల బజార్‌లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో నేతలు


కారెంపూడిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మైనార్టీ నాయకులు

నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: ప్రజలను నమ్మించి మోసం చేయడంలో సీఎం చంద్రబాబు దిట్ట అని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీపై మండల స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ధారం లచ్చిరెడ్డి అధ్యక్షత వహించారు. కాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేసేందుకు వైఎస్సార్ సీపీ అధినేత మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ పేరుతో కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శివయాదవ్, మండల కన్వీనర్ మద్దు ప్రసాద్, పార్టీ ఉపాధ్యక్షులు చింతా పుల్లారెడ్డి, గురజాల నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు గుర్రం గురవారెడ్డి, జిల్లా కార్యదర్శి జిలుగు నరసింహారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మహ్మద్ జాని, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య, నాయకులు కె.కిషోర్, జి.హుస్సేనయ్య, వి.అనిల్‌కుమార్, దార్ల నరసింహారావు పాల్గొన్నారు.


వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న కాసు మహేష్‌రెడ్డి

జనహృదయ నేత వైఎస్సార్



రెంటచింతల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడలలో నడుద్దామని వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు ఏరువ ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మహిళా మాచర్ల నియోజకవర్గం అధ్యక్షురాలు పాముల సంపూర్ణమ్మ అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం పులిహోరం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెంటచింతల -3 ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి పార్టీ నేతలు పేర్ల ముత్తయ్య, గొట్టం భాస్కర్‌రెడ్డి, గాదె ఊర్ధ్వమ రెడ్డి, ఎ.సాగర్ మర్రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని రెంటాల, పాలువాయి, గోలి, మల్లవరంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

పిడుగురాళ్ల మండలంలో వైఎస్సార్‌కు ఘన నివాళి

పిడుగురాళ్ల రూరల్: మండలంలోని పలు గ్రామాలలో మహానేత వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలోని గుత్తికొండలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి కుంబ అచ్చయ్య, ఉపసర్పంచులు గోవిందు, వాళ్ల నాయక్, ఎంపీటీసీ సభ్యులు వెంకట్రావు, మొగిలి వెంకటేశ్వర్లు, పార్టీ మండల కార్యదర్శి కావూరి రామాంజనేయులు, నాయకులు బండ్ల రామారావు, రామకోటేశ్వరరావు, సాంబశివరావు, మస్తాన్ వలి, మేడికొండరి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కరాలపాడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి చాల్ల శివారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మూడేల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ అనుభూతుల గురవారెడ్డి, మాజీ ఎంపీటీసీ మూడేల సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తార్ సీతారామి రెడ్డి, బుర్రి సీతారామిరెడ్డి, నంబూరి పుల్లారెడ్డి, జిల్లా యువజన విభాగ మెంబర్ చల్లా రంగారెడ్డి, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఇల్లూరి వెంకటరామిరెడ్డి. మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ నువ్వు నుకబత్తుని ముసలయ్య, మూడేల శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, పెంటు, సంకుల రవి, రమేషు, ఉమర్ మాజీ పాల్గొన్నారు. మండలంలోని కోనంకిలో గ్రామ కన్వీనర్ పుణ్యాల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి ఇర్ల తిరుపతయ్య, పుల్లారెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని జూలకల్లులో ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచి ఎల్ సుశీల, ఎంపీటీసీ రాంబాబు పాల్గొన్నారు. మండలంలోని చెన్నాయి పాలెంలో గండికోట కోటేశ్వరరావు, సాంబశివరావు, సర్పంచి ఆవుల బక్కమ్మ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ తిమ్మరాజు రామకోటేశ్వరరావు, శ్రీనివాసరావు, మిట్ట అచ్చయ్య, జంగమయ్య, ఏసుపాదం, శివకృష్ణ పాల్గొన్నారు.